Visit us @ http://epaper.suryaa.com



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

నిజామాబాద్
కామారెడ్డి

శనివారం, 15 జూన్ 2024 , పేజీలు : 04

## విత్తన దుకాణాలలో టాస్కోఫోర్స్ తనిఖీలు

గాంధారి, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

గాంధారి మండలంలోని పలు విత్తన డీలర్ దుకాణాలలో కామారెడ్డి జిల్లా టాస్కోఫోర్స్ సిబ్బంది ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. విత్తన దుకాణాలలో స్టాక్ రిజిస్టర్లు, పీసీలు, బిల్ బుక్స్ వెరిఫై చేశారు. దుకాణాలలో నాణ్యమైన విత్తణాలు అందుబాటులో ఉంచాలని డీలర్లకు సూచించారు. విత్తనాలు కొన్న రైతులకు తప్పనిసరిగా బిల్స్ ఇవ్వాలని అన్నారు. అలాగే ప్రతి దుకాణాల వద్ద స్టాక్ బోర్డు, ధరల పట్టిక, లైసెన్స్, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ కచ్చితంగా ఉంచాలని తెలిపారు. కాలం చెల్లిన విత్తనాలు అమ్మినట్లయితే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని అధికారులు హెచ్చరించారు. ఈ తనిఖీలలో టాస్కోఫోర్స్ సిబ్బంది, కామారెడ్డి ఏడిఏ అపర్ణ, ఏఓ లు శ్రీనివాస్, పవన్ కుమార్, స్థానిక ఏఓ నరేష్ తదితరులు పాల్గొన్నారు.



## 20వ సారి రక్త దానం చేసిన యువకుడు

బాన్సువాడ, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

బాన్సువాడ ఏరియా ఆస్పత్రి లోని బ్లడ్ బ్యాంక్ లో ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా నసరుల్లాబాద్ మండలంలోని సంగం గ్రామానికి చెందిన సునీల్ రాథోడ్ విజయవంతంగా 20 వ సారి రక్త దానము చేయడం జరిగింది. అందుకు బాన్సువాడ బ్లడ్ బ్యాంక్ వారు సునీల్ రాథోడ్ ను, నేటి తరం యువతకు ఆదర్శనంగా నిలుస్తున్నందుకు సన్మాన కార్యక్రమన్నీ నిర్వహించారు. ఈ సందర్భంగా రక్తదాత సునీల్ రాథోడ్ మాట్లాడుతూ., తను మొదటి సరిగా 2015 లో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ లో రక్తం ఇవ్వడం జరిగిందని, అప్పటి నుండి ప్రతి మూడు నెలలకు ఒక్కసారి రక్తదానం చేయడం ఒక మంచి అలవాటుగా మార్చుకోవడం జరిగిందని అన్నారు. కేవలం రక్తాన్ని మాత్రమే దానం చేస్తున్నానని అనుకోకుండా ఒక మనిషి జీవితాన్ని ఇస్తున్నాను అనుకుంటానని, సాటి మనిషి ఆపదలో ఉన్నపుడు తన వల్ల అయినంత వరకు సహాయం చేస్తున్నాని, తన లాగే యువతరం అందరూ అనుకుంటే బ్లడ్ బ్యాంకులో రక్తం కొరత ఉండదని, రక్త దానం చెయ్యకున్న 120 రోజుల్లో మనలో ఉన్న ఎర్ర రక్తకణాలు చనిపోతాయని, అదే ఒకరికి రక్తదాన చేస్తే ఇంకో మనిషి జీవితం నిలబడుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లడ్ బ్యాంకు సిబ్బంది, రక్త దాతలు ఉన్నారు.





## రైతుల భూముల్లో ఎర్రజెండాలు తొలగించి, రైతుల రుణాలు రద్దు చేయాలి

### మాజీ ఎమ్మెల్యే సురేందర్ ప్రభుత్వానికి డిమాండ్





బ్యాంక్ మేనేజర్ ను నిలదీస్తున్న మాజీ ఎమ్మెల్యే

లింగంపేట్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

రైతుల భూముల్లో ఎర్ర జెండాలు తొలగించి రైతులు తీసుకున్న రుణాలు తక్షణమే రద్దు చేయాలని మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. లింగంపేట్ సహకార బ్యాంక్ అధికారులు పోల్కంపేట్ రైతు బండారి రాజశేఖర్ రెడ్డి సహకార బ్యాంకు నుండి తీసుకున్న రుణాలు కట్టకపోవడంతో గురువారం రాజశేఖర్ రెడ్డి వ్యవసాయ భూముల్లో ఎర్రజెండాలు పాతి భూములను కొనొద్దు, అమ్మ వద్దని ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎల్లారెడ్డి ఎమ్మెల్యే సురేందర్ శుక్రవారం లింగంపేట సహకారం బ్యాంకు ముందు పోల్కంపేట రైతులతో ఆందోళన చేపట్టి బ్యాంక్ అధికారుల తీరుపై మండిపడ్డారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ., చరిత్రలో ఎన్నాడు లేని విధంగా రైతుల భూముల్లో ఎర్రజెండాలు పాతి ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి రైతులను బ్యాంక్ అధికారులు, ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేయడం సిగ్గుచేటు అని అన్నారు. అధికారులు రైతులకు సహాయం చేయాల్సింది పోయి రైతులను ఇబ్బంది పెట్టడం పై ఆయన బ్యాంక్ అధికారుల పై ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో నక్సలైట్లు పేద ప్రజలకు భూములు పంచెందుకు ఎర్రజెండాలు పాతేవారని ఈరోజు అధికారులు రైతుల భూముల్లో ఎర్రజెండాలు పాతడం హేయమైన చర్య అన్నారు. గతంలో కేసీఆర్ వ్యవసాయాన్ని పండుగలాగా చేస్తు రైతులకు ఏ ఇబ్బంది రాకుండా కాపాడుకునేవారని పేర్కొన్నారు. బూటకపు హామీలతో గద్దెనెక్కిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం బాధాకరమన్నారు. రైతులు తీసుకున్న రుణాలను రద్దు చేస్తూ రైతుల భూములు పాతిన ఎర్రజెండాలను తొలగించాలని ప్రభుత్వాన్ని అధికారులను హెచ్చరించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఎప్పుడు రైతుల పక్షాన పోరాడుతుందని పేర్కొన్నారు. అనంతరం పోల్కంపేట్ రైతులు బండారి రాజశేఖర్ రెడ్డి,చాకలి రమేష్ లు మాట్లాడుతూ తాము తీసుకున్న రుణాలు వడ్డీలు లేకుండా అసలు కడతామని తెలిపారు. అంబానీ, ఆదానిలకు లక్షల కోట్లు ప్రభుత్వాలు మాఫీ చేస్తుంటే రైతులకు పంట రుణాలు మాఫీ చేస్తే తప్పేంటని పేర్కొన్నారు. బ్యాంక్ అధికారులు ఇలానే తమను వేధిస్తే ఆత్మహత్యలు చేసుకోవడం ఖాయమని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దివిటి రమేష్, మాజీ ఎంపీపీ ముదాం సాయిలు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



## కామారెడ్డిలో స్కూల్ బస్సుల తనిఖీలు

### 5 బస్సులను సీజ్ చేసిన రవాణా శాఖ అధికారులు

కామారెడ్డి, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

ఈనెల 12 నుంచి ఫిట్నెస్ లేని స్కూల్ బస్సులను తనిఖీ చేయాలని జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో విస్తృత తనిఖీలు చేపడుతున్నట్లు రవాణాశాఖ అధికారులు నాగలక్ష్మి బిక్షపతి లు తెలిపారు . ఈ సందర్భంగా కామారెడ్డి పట్టణంలో ఫిట్నెస్ లేని ప్రైవేట్ పాఠశాలలకు సంబంధించిన బస్సులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు. కామారెడ్డిలో ప్రైవేటు పాఠశాలలకు సంబంధించిన బస్సులను, మినీ ఆటో లను రవాణాశాఖ అధికారులు తనిఖీలు చేశారు. 23 మంది పిల్లలు తీసుకెళ్తున్న వాహనాన్ని రవాణాశాఖ అధికారులు సీజ్ చేసి జరిమానా విధించినట్లు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. మరో బస్సును కూడా సీజ్ చేసినట్లు తెలిపారు. ఎం వి ఐ ఇతర పాఠశాలలకు సంబంధించిన 3 బస్సులను సిజ్ చేసినట్లు ఆయన తెలిపారు. నిబంధనలు అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. 231 బస్సుల్లో ఇప్పటివరకు వంద పైచిలుకు బస్సులు మాత్రమే ఫిట్నెస్ చేసుకోవడం జరిగిందని, మిగతా బస్సులను త్వరలో ఫిట్నెస్ చేసుకొని బస్సులను నడపాలని ఆమె సూచించారు. లేని యెడల అట్టి బస్సులను సీజ్ చేసి భారీ భారీ మొత్తంలో జరిమానాలు విధిస్తామని ఆమె హెచ్చరించారు. ఈ తనిఖీలలో ఏ ఎం వి ఐ లు, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## రెండు బైకులు ఢీ.. ఒకరికి తీవ్రగాయాలు

రుద్రూర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

రెండు బైక్‌లు ఢీకొనడంతో ఒకరికి తీవ్రగాయాలైన ఘటన రుద్రూర్ మండలంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి ఎస్సై అప్పారావు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అంబం గ్రామానికి చెందిన శానం శంకర్ బైకుపై రుద్రూర్ వస్తుండగా శుక్రవారం సాయంత్రం కెనరా బ్యాంక్ సమీపంలో వెనుక నుంచి బైకుపై వస్తున్నా చీకడపల్లి గ్రామానికి చెందిన నక్క రవి ఓవర్టేక్ చేసే క్రమంలో ప్రమాదం జరిగినట్టు స్థానికులు తెలిపారు ఈ ప్రమాదంలో శానం శంకర్ తీవ్రంగా గాయ పడ్డాడు. అతడిని స్థానికులు 108 కి ఫోన్ చేసి ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై అప్పారావు తెలిపారు.



## ప్రత్యేక మహిళా, పసిపిల్లల వైద్య నిపుణుల తో ఆరోగ్య మేళా

కోటగిరి, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానాలో ప్రత్యేక మహిళల మరియు చిన్న పిల్లల వైద్య నిపుణులతో ఆరోగ్య మహిళా కార్యక్రమం నిర్వహించడం జరిగినది. వైద్యులు శ్రీలత జనరల్ సర్జరీ 25 మహిళలను, పసిపిల్లల వైద్యులు అర్చన 25 పసి పిల్లలకు, పురుషులు 32 వీరికి పరీక్షించి, మందులను అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో కోటగిరి ప్రభుత్వ వైద్యులు సుప్రియ, ఆరోగ్య విస్తరణ అధికారి గోవర్ధన్, సూపర్వైజర్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ

కామారెడ్డి అర్బన్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని 12వ వార్డులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 12వ వార్డు కౌన్సిలర్ కాసర్ల గోదావరి స్వామి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు దుస్తులు, పాఠ్య పుస్తకాలను పంపిణీ చేశారు. విద్యార్థులు మంచి చదువు చదివి ఉన్నత స్థాయికి వెళ్ళాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో 35వ వార్డు కౌన్సిలర్ పోలీస్ కృష్ణాజీరావు, పెద్దోల్ల శశిధర్ రావు, ద్యావరి నరేష్, కాసర్ల భానుచందర్, విశాల్, బాలస్వామి, హెచ్ఎం గంగకిషన్, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## జాతీయ మెరిట్ స్కాలర్షిప్ కు 11 మంది విద్యార్థుల ఎంపిక

సదాశివనగర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

జాతీయ మెరిట్ స్కాలర్షిప్ ఎన్ ఎం ఎం ఎస్ కు సదాశివనగర్ ఆదర్శ పాఠశాల విద్యార్థులు 11మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ భానుమతి తెలిపారు. ఏంపికైన వారిలో ఎస్ రామ్ చరణ్, అరె సంజన, ఆకుల సంజన, శ్రీమాన్, సాత్విక, కీర్తన, అభిరామ్, కీర్తి, స్మిత శ్రీ, నవీన్, డి. సంజన లు ఉన్నారు. వీరిని ఎంపీపీ గైని అనసూయ, ఎంపీటీసీ బీరయ్య, విండో చైర్మన్ కమలాకర్ రావు, వడ్ల రాజేందర్, భూమేష్ ఉపాధ్యాయులు అభినందించారు.

# బలవంతపు వసూళ్లకు పాల్పడే వారి వైపే మొగ్గు

- బిచ్కుంద ఎస్సై వంత పాడిన వైనం
- ఫిర్యాదు దారుని పట్ల దురుసుతనం
- విషయం తేలేవరకు లోపల ఉండాలని ఫిర్యాదుదారున్నే లోపల ఉంచే ప్రయత్నం
- నేరారూపణలు ఎదుర్కొంటున్న వారిని తమ ఆధీనంలో ఉంచుకోవాల్సింది పోయి ఫిర్యాదుదారున్ని తమ ఆధీనంలోకి తీసుకోవడం ఏంటని నిలదీసే క్రమంలో బలవంతపు రాతపూర్వక ఒప్పందం చేసుకున్న వైనం
- పోలీసు ఉన్నతాధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారిస్తే మరిన్ని విషయాలు వెలుగు చూసే అవకాశాలు

బిచ్కుంద, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

ఇటీవల సంచలన రేపిన విషయమైనటువంటి బిచ్కుంద మండల కేంద్రంలోని హనుమాన్ మందిర పునర్నిర్మాణ విషయంలో బిచ్కుంద కు చెందిన కొందరు మున్నూరు కాపులు కేవలం మున్నూరు కాపులే తాము నిర్ణయించిన విధంగా చందాలు ఇవ్వకపోతే కుల బహిష్కరణ చేస్తామంటూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న విషయంలో స్థానిక బిచ్కుంద పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన సందర్భంలో బిచ్కుంద ఎస్సై మోహన్ రెడ్డి నేరారోపణలు ఎదుర్కొంటున్న వారిని విచారించే క్రమంలో ఫిర్యాదుదారున్ని దవాయింపులకు గురి చేసేలా వారు చెప్పినట్టు నడుసుకోవాలని లేదంటే పక్కకు తప్పుకోవాలని అందరూ ఇచ్చినప్పుడు నువ్వెందుకు రాద్ధాంతం చేస్తున్నావ్ అంటూ ఏరారోపణలు ఎదుర్కొంటున్న వారి సమక్షంలోనే దబాయింపులకు గురి చేశారు. వివరాల్లోకి వెళితే సదరు ఫిర్యాదు లో పేర్కొన్న విధంగా బాధిత వ్యక్తి అయినటువంటి సూర్య మేజర్ న్యూస్ విలేకరిని మందిర నిర్మాణానికి అక్రమ చందలకు పాల్పడుతున్న వారికి సహకరించాలని వారు చెప్పిన విధంగా నడుచుకొని ఒత్తిడిలకు గురిచేశారు. తమకు తోచిన సహాయం చేస్తామని వారు తమకు అడిగినంత చంద ఇవ్వాలని డిమాండ్ చేయడం ఏంటని, గతంలోనూ అయ్యప్ప మందిరం సహా పెద్ద పోచమ్మ గుడి మరియు అర్కంపల్లి హనుమాన్ మందిర్ నిర్మాణాల క్రమంలో ప్రజలందరి సహాయ సహకారాలతో తోచినంత ఎలాంటి బలవంతపు వసూళ్లు లేకుండా స్వచ్ఛందంగా చందాలు వేసుకున్న సందర్భాలు సదరు ఎస్సై కి తెలియజేసినప్పటికీ గతంలో కానీ విని ఎరుగని చందంగా ఇలా దేవుళ్ళ పేరుతో చెందాలు ఇష్టం వచ్చిన విధంగా వసూలు చేయాలన్న నిబంధనలు ఎక్కడైనా ఉన్నాయా అని ఎస్ఐని నిలదీసిన క్రమంలో చందాలు వసూలు చేస్తున్న వారిని వంత పాడటం ఏంటని నిలదీస్తే దబాయింపులకు గురిచే సే విధంగా ఫిర్యాదుదారున్ని తాను బయటకు వెళుతున్నానంటూ తాను వచ్చేవరకు లోపల ఉండాలంటూ బెదిరింపులకు గురిచేసి నీరారోపణలు ఎదుర్కొంటున్న వారిని తన చాంబర్లో సకల మర్యాదలతో ఫ్యాన్ గాలి లో కుర్చీల పై కూర్చోబెట్టి మర్యాదలు చేయడం ఏంటని నిలదీసిన క్రమంలో ఫిర్యాదు ఇచ్చిన సూర్య విలేకరితోనే బలవంతంగా మరో ఒప్పంద పత్రం రాసుకొని అది కూడా తాను వచ్చే లోపల సమస్యను తామంటట్ట తాముగానే పరిష్కారం చేసుకొని ఫిర్యాదును వెనక్కి తీసుకోవాలని బలవంతపు సంతకం ఫిర్యాదుదారులతోనే చేసుకుని నిరారోపణలు ఎదుర్కొంటున్న వారితో ఎలాంటి ఒప్పంద పత్రాలు రాసుకోకుండా వదిలివేశారు. తనకు జరిగిన అన్యాయాఎన్ని ఎదుర్కొనేందుకే న్యాయం కోసం పోలీసు స్టేషన్ను ఆశ్రయిస్తే పోలీసు స్టేషన్ను ఆశ్రయించిన వారిని దబాయింపులు బెదిరింపులకు గురిచేసి ఫిర్యాదును వెనక్కు తీసుకునేలా మానసిక ఒత్తిడి లకు గురి చేశారు. కనీసం 18 సంవత్సరాల సుదీర్ఘ పాత్రికేయ వృత్తి అనుభవం కలిగి ఇప్పటివరకు ఎటువంటి నిరారోపణలు లేకుండా చిన్నపాటి కేసులు సైతం పోలీసు స్టేషన్ లో నమోదైన దాఖలాలు లేకున్నప్పటికీ ముందుముందుగా సదరు ఎస్సై ఏదైనా కేసులో ఇరికించి తనకు హాని తలపెట్టేలా వ్యవహరిస్తున్న సదరు ఎస్సై పై పోలీసు శాఖ ఉన్నతాధికారులైనటువంటి డి.ఎస్.పి. ఎస్.పి ఆపై ఉన్నతాధికారులు శాఖ పరమైన చర్యలు తీసుకునే పనిలో భాగంగా సదరు ఎస్సై వ్యవహార శైలి తీరులో ముమ్మందు రోజుల్లో తన వీధి నిర్వహణలో కక్ష సాధింపు చర్యలకు పాల్పడే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నందున సదరు ఎస్సై ని తక్షణమే స్థాన చలనం కల్పించి ప్రజల్లో పోలీసు వ్యవస్థపై విశ్వాసం మరింతగ పెంచుకునేలా శాఖపరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# ప్రాణహిత చేవెళ్ల పూర్తి చేయడమే జీవిత లక్ష్యం.

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

చేవెళ్ల ప్రాజెక్టును ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును పూర్తి చేయడమే తన జీవిత లక్ష్యమని, ప్యాకేజీ 2021- 22 పునర్ ప్రారంభించేందుకు ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ అంతిమ లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ప్యాకేజీ పనుల విషయంలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి అధికారులతో ప్రాజెక్టు విషయంలో సమీక్షించారు. ఎలాగైనా కాళేశ్వరం ప్యాకేజీ 2021 -22 ప్రాజెక్ట్ పూర్తిచేసి కామారెడ్డి జిల్లా రైతులకు రెండు లక్షల 75 వేల ఎకరాలకు సాగునీరు అందించడమే ప్రధాన ధ్యేయంగా ఆయన పనిచేయడం జరుగుతుందన్నారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి హయంలో పనులు ప్రారంభించారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత దాన్ని పట్టించుకున్న పాపాన పోలేదని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చినంక రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు పూర్తి చేయాలని లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో షబ్బీర్ అలీ ప్యాకేజీ పనులను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చి ఎలాగైనా పూర్తి చేసే విధంగా తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. పట్టుదలతో ప్రతిరోజు అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి మంత్రులతో ప్రాజెక్టు విషయంలో చర్చలు జరుపుతూనే ఉన్నారు. ఈరోజు హైదరాబాదులో తన నివాసంలో ఇరిగేషన్ సి శ్రీనివాస్, మల్లేష్ బృందంతో సమీక్ష సమావేశం నిర్వహించి ప్యాకేజీ ప్రారంభం కి కృషి చేయాలని ఆయన కోరారు .త్వరలో భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డితో మరియు ఇతర అధికారులతో రివ్యూ మీటింగ్ నిర్వహించి, సుమారు 400 కోట్ల రూపాయల ప్రభుత్వ నిధులు మంజూరు చేస్తే ప్రాణహిత సేవలో పనులు ప్రారంభించే అవకాశం ఉందని ఆ దిశగా నా వంతు ప్రయత్నం చేస్తారని తప్పకుండా నిధులు మంజూరు చేయించి పని పూర్తి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ బృందం తో పాటు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# రక్తదానం చేయండి.. ప్రాణాలు నిలబెట్టండి

సదాశివనగర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పది. రక్తదానం చేయండి.. ప్రాణాలు నిలబెట్టండి. సకాలంలో రక్తం అందక చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. మనం చేసే రక్తదానం మరొకరి ప్రాణాలను నిలబెడుతుంది. శుక్రవారం ప్రపంచ రక్త దాతల దినోత్సవం సందర్భంగా సదాశివనగర్ మండలంలోని లింగంపల్లి గ్రామంలో ఇన్స్ పైర్ సొసైటీ ఫర్ రూరల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ మరియు గ్రామ ప్రజలు, యువత ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. గ్రామ యువకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి 45 యూనిట్ల రక్తం ఇవ్వడం జరిగింది. జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ అధికారి చల్ల సుధాకర్ మాట్లాడుతూ., అన్ని దానాల్లో విద్యా దానం గొప్పది అంటారు. కానీ జ్ఞానం ఇచ్చే విద్య దానం కంటే ప్రాణం పోసే రక్త దానం గొప్పదేమోనని అంతేకాదు ప్రతి ఒక్కరు చేయగల దానం నా వద్ద లేదు అని తప్పించుకోలేని దానం చాలా సులువుగా చేయగల దానం రక్తదానం. ఏ దానం చేయాలన్న అది డబ్బుతో ముడిపడి ఉంటుంది. ఒక రక్త దానమే మనస్సుతో ముడిపడి ఉంటుందని తెలిపారు. ఐ.యస్.ఆర్.డి స్వచ్ఛంద సంస్థ ప్రధాన కార్యదర్శి అమృత రాజేందర్ మాట్లాడుతూ.. రక్త దానానికి ముందుకు రండి. ఆయా ఆసుపత్రులు, రోగులకు రక్తం దొరక్క తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా గుండె సంబంధిత శస్త్రచికిత్స, గర్భిణుల డెలివరీ, తలసేమియా వ్యాధిగ్రస్తులు, క్యాన్సర్ రోగులు, సికిల్ సెల్ ఎనీమియా రోగులు ఎంతో మంది రక్తం దొరక్క పడే ఇక్కట్లు అన్నీ ఇన్నీ కావు అని, ఈ సమ యంలో రక్తదాతలకు నమస్కరించి విన్నవిస్తున్నా, రక్తదానం చేయండి. ప్రాణాలు నిలబెట్టండి అని విజ్ఞప్తి చేసారు. మన దేశంలో ప్రతి సంవత్సరం వివిధ సందర్భాలలో నాలుగు కోట్ల మందికి రక్తదానం అవసరం అవుతుంది కానీ ఇచ్చే వారి సంఖ్య ఒక శాతం మాత్రమే ఉంటుంది. ప్రతి ఒక్కరూ అత్యవసర సమయాల్లో మరియు ప్రతి మూడు







నెలలకు ఒకసారి పురుషులు, నాలుగు నెలలకోసారి మహిళలు రక్తదానం చేయాలి. రక్త దాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని రక్తదానం పట్ల మరింత అవగాహన పెంపొందించుకొని మన చుట్టూ ఉన్న వారితో రక్తదాన ఆవశ్యకత గురించి చర్చించి ఆ లోటు పొడిచే దిశగా మనం పయనిద్దాం ఇట్టి కార్యక్రమంలో ఐ ఎస్ ఆర్ డి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు సోలంకి రవళి, ప్రతినిధులు శివాజీ రావు, ఆర్ల విఠల్ రావు, రుస్తుం సంతోష్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది సౌమ్య వైద్యాధికారి ప్రమోద్ కుమార్,అరుణ్ కుమార్ సాయి కుమార్, ఈతరం యూత్ క్లబ్ సభ్యులు కామిల్ల సంజీవులు, ప్రసాద్, భాస్కర్,రాకేష్, ఛత్రపతి శివాజీ యూత్ క్లబ్ సభ్యులు పెద్దబీర వినయ్,సంజీవ్, యోగేష్,పురుషోత్తం, ప్రవీణ్, కమలాకర్, శ్రీ రామ యూత్ ప్రతినిధులు సంగు శ్రవణ్,సంతోష్, అబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు గుండెల్లి సంతోష్, ప్రదీప్, అరవింద్,శేఖర్,అఖిల్ గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# కడుపు నొప్పి భరించలేక యువకుని ఆత్మహత్య

బిక్కనూర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

కడుపునొప్పి భరించలేక జీవితంపై విరక్తి చెంది యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలంలోని తిప్పాపూర్ లో చోటుచేసుకుంది. కుటుంబీకులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తిప్పాపూర్ గ్రామానికి చెందిన నారేగళ్ళ ప్రవీణ్ కుమార్ (19) అనే యువకుడు చదువు మానేసి ఇంటి వద్ద ఉంటున్నాడు. ఈ క్రమంలో కడుపునొప్పి భరించలేక ఈనెల నాలుగో తేదీన తన వ్యవసాయ క్షేత్రంలో గుర్తుతెలియని పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం కొంపల్లి వెల్నెస్ హాస్పిటల్ కు తరలించారు. కాగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం రాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సాయికుమార్ చెప్పారు.



# జీవితంపై విరక్తి చెంది యువకుడు మృతి

లింగంపేట్, జూన్ 14 సూర్య,మేజర్ న్యూస్

లింగంపేట్ మండల కేంద్రానికి చెందిన కాశీ నగేష్ 20 అనే యువకుడు శుక్రవారం జీవితంపై విరక్తి చెంది ఉరి వేసుకొని మృతి చెందాడని లింగంపేట్ ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి తెలిపారు.వివరాలు ఈ విధంగా ఉన్నాయి.మండల కేంద్రంలోని గ్రామ శివారులో ఉన్న ఎల్లమ్మ ఆలయం ముందు గల వేప చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నడని పేర్కొన్నారు.అతని చిన్నతనంలోని అమ్మ నాన్న చనిపోయారని ఒక్కడే పెద్దనాన్న దగ్గర ఉంటూ జీవించే వాడన్నారు.తరచుగా తమ తల్లిదండ్రులను గుర్తుచేసుకుంటు బాధపడుతు నాకు ఎవరు లేరని నేను ఎవరి కోసం బతికి ఉండాలని మనస్తాపం చెంది ఆత్మహత్య పాల్పడ్డాడు.సంఘటన స్థలానికి వెళ్లి మృతికి గల కారణాలు తెలుసుకొని మృత దేహనికి పంచనామ నిర్వహించి పోస్టుమార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామన్నారు.మృతుని పెద్దనాన్న కాశీ చంద్రయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించామని ఎస్సై చెప్పారు.



# హిందూ ముస్లింలు స్నేహభావంగా మెలగాలి

## ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి

లింగంపేట్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

లింగంపేట్ మండల కేంద్రంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో శుక్రవారం ఎస్సై చైతన్య కుమార్ రెడ్డి పీస్ కమీటిని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు స్నేహభావంగా ఉండాలని సూచిం చారు. బక్రీద్ పండుగ పురస్కరించుకొని గ్రామం లో హిందూ, ముస్లిం సోదరులు స్నేహ శీలిగా మసులు కోవాలని పేర్కొన్నారు. ఎలాంటి హింసాత్మక ఘటనలకు తావివ్వకుండా ప్రజలు సహకరించాలని ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో లింగంపేట్ మండలంలోని హిందూ ముస్లిం సోదరులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# నిషేధిత మత్తు పదార్థాలు గుట్కా, పొగాకు అమ్మిన ఇద్దరు వ్యక్తుల అరెస్టు.



కామారెడ్డి, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

నిషేధిత మత్తు పదార్థాలైన పొగాకు, గుట్కా అమ్ముతున్న ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు కామారెడ్డి డిఎస్పి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం రోజున రాత్రి సమయంలో కామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి టాకీస్ రోడ్డులో ఉన్న లింగం కిరాణా దుకాణంలో కుమిరిశెట్టి ప్రసాద్, కొమిరిశెట్టి సంతోషి ఇద్దరు కలిసి వారు ప్రభుత్వం నిషేధించబడినటువంటి మత్తు పదార్థులైన ఉత్పత్తులను అక్రమంగా విక్రయిస్తున్నారని సమాచారం మేరకు టాస్క్ఫోర్స్ సిఐ తిరుపతయ్య, ఇతర సిబ్బంది, టౌన్ పోలీసులు కలిసి శాంతి టాకీస్ రోడ్డులో ఉన్న లింగం కిరణం దుకాణంలో పొగాకు, గుట్కా అమ్మకానికి పెట్టిన సమయంలో పోలీసులు పట్టుకొని, చట్ట ప్రకారంగా పంచల సమక్షంలో అట్టి నిషేధిత పొగాకు గుట్కాను స్వాధీనం పరుచుకొని నేరస్తులను కామారెడ్డి పోలీస్ స్టేషన్ నందు అరెస్టు చేసి హాజరుపరిచారు. సెక్షన్ 358/2024యూ/యస్270,273 ఐపీసీ %ఐ% ప్రకారం కేసు నమోదు చేయడమైనది. ఇట్టి కేసులో 18 రకాల పొగాకు, గుట్కాలు కలిపి 519 ప్యాకెట్లు రూపాయలు 1,14,216/- విలువగల పోగాకు గుట్కాను స్వాధీన పరుచుకున్నారు. నిషేధిత పొగాకు గుట్కాలు ద్వారా వ్యాపారాలు చేసన్తూ ప్రజల ప్రాణాలకు హానికలుగజేస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి, జ్యుడీషియల్ రిమాండ్ పంపించడం జరిగిందని డిఎస్పి నాగేశ్వరరావు తెలిపారు. కామారెడ్డి డిఎస్పి నాగేశ్వరరావు మాట్లాడుతూ., ఇకపై ఎవరైనా కామారెడ్డి ప్రజలు గాని, జిల్లాకు సంబం ధించిన ప్రజలు ఈలాంటి ప్రజల ప్రాణాలకు హాని కలిగించే మరియు నిషేధిత పొగాకు గుట్కాలను సరఫరా చేసిన, అమ్మిన, కొన్న వాడిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోనబడును. ఇట్టి కేసులో చకచక్యంగా వ్యవహరించి ముందస్తు సమాచారం సేకరించిన టాస్క్ఫోర్స్ సిబ్బంది సీఐ తిరుపతయ్య, ఇతర సిబ్బందికి జిల్లా ఎస్పీ సింధు శర్మ ఐపీఎస్ అభినందించడం జరిగిందని ఆయన తెలిపారు.

# పండుగలను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

బిక్కనూర్, జూన్ 14, సూర్య మేజర్ న్యూస్

రానున్న బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని, సర్కిల్ ఇన్స్ పెక్టర్ సంపత్ కుమార్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పద్మశాలి కళ్యాణ మండపంలో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బక్రీద్ సందర్భంగా గోవధ నిషేధమని, దీనిని ముస్లింలు గుర్తించాలని సూచించారు. బక్రీద్ పండుగను కులమతాలకు అతీతంగా ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శివప్రసాద్, ఎస్ఐ సాయి కుమార్,శ్రీరామ దండు సభ్యులు, ముస్లింలు, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.